శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## ఉదయగిరి ఆనకట్టలో పసికందు డెడ్ బాడీ కలకలం



**ఉదయగిరి,మే 19,ప్రభాతవార్త:** మండల కేంద్రమైన ఉదయగిరి ఆనకట్టలో పసికందు మృతుదేహం కలకలం రేపింది.ఆదివారం ఉదయం స్థానికుల పసికందు మృతుదేహాన్ని గర్తించి పోలీసులకు సమాచారాన్ని అందించారు.సమాచారం అందుకున్న ఉదయగిరి సర్కిల్ ఇన్స్ పెక్టర్ వి.గిరిబాబు ఎస్ఐ ఇంద్రసేనారెడ్డి తమ సిబ్బందితో కలిసి ఈనకట్టలోని మృతదేహాన్ని పరిశీలించారు అనంతరం విచారణ జరిపిన పోలీసులు ఉదయగిరి మండలం ఆర్లపడియా ఎస్సీ కాలనీకి చెందిన ఓ మహిళా కాన్పు కోసం ఉదయగిరి లోని ఒక ప్రైవేటు వైద్యశాలలో చేరింద న్నారు.కాన్పు పుట్టిన పసికందు చనిపోగా పసికందు మృతుదేహాన్ని ఉదయగిరి ఆనకట్ట చెరువులో వదిలేసారని తెలిపారు.చనిపోయిన పసికందు మృతుదేహాన్ని పూడ్చి పెట్టకుండా ఇలా అమానుషంగా విసిరి వేయడం పల్లూరు ప్రజలు తీవ్ర దిగ్బ్రాంతిని వ్యక్తం చేశారు.పసికందు మృతుదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి అప్పగించినట్లు పోలీసులు తెలిపారు.ఉదయగిరిలో కలకలం రేపిన సంఘటన చనిపోయింది పసికందే అయినా మాతృత్వం చూపించాల్సిన కన్నతల్లి ఈ విధమైన చర్యలకు పాల్పడడం అమానుషమని ప్రజలు వాపోయారు.

## ఆగివున్న లారీని ఢీకొన్న ఆర్టీసీ బస్సు
### ఇద్దరు ప్రయాణికులు మృతి ,పలువురికి గాయాలు





**బుచ్చి మే 19 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని దామరమడుగు సమీపంలో పెట్రోల్ బంకు ఎదురుగా ఆగివున్న లారీని కనిగిరి డిపో ఆర్టీసి బస్సు ఢీకొంది.ఈ సంఘటనలో ఇద్దరు మృతి చెందగా పలువురుకి గాయాలు అయ్యాయి. కనిగిరి నుండి చెన్నై వెళుతున్న ఆర్టీసి బస్సు పంచిరై ఆగివున్న లారీని వెనుకవైపు నుండి ఢీకొంది. ఈదుర్ఘటనలో మరియమ్మ (46), గన్నవరం ప్రకాశం జిల్లా, అలాగే మేవరపు డేవిడ్ (50) కంకణంపాడు గ్రామం వెలిగొండ్ల మండలం ప్రకాశం జిల్లా వారుగా పోలీసులు గుర్తించినట్లు తెలిపారు. సమాచారం అందినవెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని క్షతగాత్రులను వైద్యశాలకు తరలించారు.ఈ సంఘటనలో మరో పది మందికి గాయాలు అయినట్లు తెలిపారు. పోలీసులు వెంటనే క్రైన్ తెపించి లారీని ఢీకొన్న బస్సును విడదీశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం సంఘటన జరిగిన ప్రాంతంలో గతంలో కూడా అనేక యాక్సిడెంటెంట్లు జరిగి వున్నాయి. ఇకనైనా అదికారులు స్పందించి ఆప్రాంతంలో బోర్డులు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా వుంది.

## అల్లూరు చెరువులో మత్స్యశాఖ అధికారులు తనిఖీ



అల్లూరు, మే 19 ప్రభాతవార్త అల్లూరు చెరువులో అక్రమంగా చేపలు పడుతున్నారన్న సమాచారం మేరకు ఆదివారం మత్స్యశాఖ సంయుక్త సంచాలకులు యం.నాగేశ్వరరావు, మత్స్యశాఖ అభివృద్ధి అధికారి టి.శ్రీనివాసులు, సిబ్బంది తనిఖీ చేశారు. చెరువును పరిశీలించారు. అక్రమంగా గుడిసెలు వేసుకొని నివసిస్తున్న వారిని విచారించారు. అక్రమంగా చేపలు పడుతున్న తలపల శేషయ్య, అల్లూరు చెర్లో సంఘంకు చెందిన వారిపై అల్లూరు పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. చెరువులో అక్రమంగా చేపల వేట జరగకుండా అల్లూరు మండలంలో గ్రామ మత్స్య సహాయకులు శ్రీకాంత్, షమీర్, సాగమిత్ర అయిన బాషా, హజరత్, మోహన్ ఆరుగురిని చెరువు చుట్టుపక్కల అక్రమంగా చేపల వేట జరగకుండా మత్స్యశాఖ పడుగుపాడు వారు సిబ్బందిని నియమించారు.

## వైభవంగా ధ్వజారోహణ



కోవూరు, మే 19 ప్రభాతవార్త : కోవూరులోని గాంధీ పార్కు సెంటర్‌లో వెలసి ఉన్న శ్రీ కోదండరామ స్వామి దేవస్థానంలో స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు ధ్వజారోహణ కార్యక్రమంతో కన్నులపండువగా ప్రారంభమయ్యాయి. అంతకు ముందు ఆలయంలో స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు శ్రీకాంతాచార్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సీడీసీ చైర్మన్ జక్కంరెడ్డి కృష్ణారెడ్డి, మాజీ చైర్మన్ పోలుదాసు వెంకటేశ్వర్లు, భక్తులు ఉన్నారు.



వైభవంగా పల్లకి సేవ కోదండరామ స్వామి దేవస్థానంలో బ్రహ్మోత్సవాల సందర్భంగా స్వామివారికి పల్లకి సేవ కార్యక్రమాన్ని కడుకమనీయంగా భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాలను పుంస్కరించుకుని ఆలయాన్ని విద్యుద్దీపాలతో అత్యంత వైభవంగా అలంకరించారు. ధ్వజారోహణ కార్యక్రమానికి ఉభయకర్తలుగా మాజీ చైర్మన్ పోలుదాసు వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులు వ్యవహరించారు.

## నేటి సాయంత్రం వరకు ఇంటర్ ఫీజుల చెల్లింపుకు అవకాశం



**నెల్లూరు,మే19 ప్రభాతవార్త-విద్య** ఈనెల 24నుండి నిర్వహిం చనున్న ఇంటర్‌పబ్లిక్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షల్లో పాల్గొన దలచిన విద్యార్థులకు ఫరీక్షా ఫీజుల చెల్లింపుకు చివరి అవకా శంగా నేటి సాయంత్రం (సోమవారం) 3 గంటల వరకు వ్యవధి ఇవ్వటం జరిగిందని ఇంటర్‌బోర్డు ప్రాంతీయ పర్యవేక్షణ అధికారి డాక్టర్ ఆదూరు శ్రీనివాసులు పేర్కొన్నారు. ఆదివారం ఆయన ప్రభాతవార్తతో మాట్లాడారు. గత 30 రోజులుగా పరీక్షా ఫీజుల చెల్లింపులుకు అవకాశం కలి ్పస్తున్నామని అయినా కొద్ది మంది చెల్లించలేదన్నారు. వారికి కూడా చివరి అవకాశం కల్పిస్తూ బోర్డు ఉత్తర్వులు జారీ చేయటం జరిగిందన్నారు. తత్కాల్ పథకంతో రూ.3000 అపరాధ రుసుముతో పరీక్షా ఫీజులు నేటి సాయంత్రం 3 గంటలవరకు చెలి ంచవచ్చన్నారు. జిల్లాలోని అన్నీ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్స్, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## శ్రీసాయిబాబా అద్దాల మందిరంలో రక్తదాన శిభిరం

**నెల్లూరు,మే19 ప్రభాతవార్త** కల్చరల్ నెల్లూరు నగరంలోని శ్రీసాయిబాబా అద్దాల మందిరంలో అదివారంనాడు రక్తదాన శిభిరం ఎర్పాటు చేయడం జరిగింది.శ్రీసాయినాథుని పరిపూర్ణ అనుగ్రహంతో శ్రీ సాయిమాత నిత్యఅన్నప్రసాదాలయం ద్వారకమాయిలో శ్రీసాయి దర్బార్ యువదళ సభ్యుడు కనుమూరు సాయినాధురెడ్డి జ్ఞాపకార్థంరక్తదాన శిభిరం జరిగింది.ఈ శిభిరంలో శ్రీసాయిబాబా భక్తులు స్వచ్ఛందంగా వచ్చి రక్తదానం చేశారు.నోవా బ్లడ్‌బ్యాంక్ బృందం వారు ఈ శిభిరానికిసహకారం అందించారు.77 యూనిట్ల రక్తాన్ని సేకరించారు.ఈ కార్యక్రమంలో మధుసాయి భక్త బృందం,శ్రీసాయి దర్బార్ యువదళ సభ్యులు,పాబోలు రామసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.



## పెళ్ళికోడుకుగా ముస్తాబై కోనకు బయలుదేరి వెల్లిన పెనుశిల లక్ష్మీ నృసింహుడు

### ..గోల్లబోయిన స్వామికి తోలిదర్శనమిచ్చిన శ్రీవారు
### .ఇంటి అల్లుడికి నైవేద్యాలు సమర్పించిన గిరిజనులు



**పెంచలకోన(రాపూరు),మే19ప్రభాతవార్త** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలోని శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి వారు బ్రహ్మోత్సవాలకుపెళ్లికోడుకుగా ముస్తాబై ఉభయదేవేరులతో కలసి పెంచలకోన క్షేత్రానికి ఆదివారం గోనుపల్లి నుండి బయలుదేరివెళ్ళారు. ఈ సందర్భంగా గోనుపల్లి గ్రామంలో పండుగ వాతావరణం నెలకోంది. గ్రామంలోనుండి బ్రహ్మోత్సవాలకుపల్లకిలో బోయిల మోతల మధ్య కాలినడకను కోనకు బయలు దేరుతున్న స్వామి వారికి గ్రామస్తులు పెద్ద ఎత్తునవారి నివాసాల ముందు పందిళ్లు ఏర్పాటు చేసి స్వాగతం పలికి స్వామి వారికి మొక్కులు చెల్లించారు. స్వామి వారు గిరిజన కాలనీ వద్దకు రాగానే గిరిజనులు ఇంటి అల్లుడైన పెంచల స్వామికి గిరిజన సాంప్రదాయం ప్రకారం పుట్టతేనే,ఇంజేటి గడ్డ, ఇతర దుంపలు, ఆరినార మొలతాడు వంటి వాటిని నైవేద్యంగా సమర్పించారు. గోనుపల్లిలోని ఆలయం నుండి బయలు దేరిన స్వామి వారు గ్రామ శివార్లలో వున్న గోల్లబోయిన స్వామి వారి ఆలయం వద్దకు చేరుకోని గోల్లబోయిన స్వామికి తోలిదర్శనమిచ్చారు. ఈ సందర్భంగా గోల్లబోయిన స్వామి ఆలయంలో అర్చక స్వాములుస్వామి,అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం అక్కడి నుండి సుమారు 5 కిలోమీటర్ల దూరం వరకు బోయిలు స్వామి వారిని పల్లకిలో మోస్తూ నమో పెంచలనారసింహా అంటూ పెంచలస్వామి నామ స్మరణచేస్తూ పెంచలకోనకు తీసుకువెల్లారు. కోన ముఖ ధ్వారం వద్దకు రాగానే ఆర్చక స్వాములు స్వామి వారికి ఆలయసాంప్రదాయం ప్రకారం స్వాగతం పలికారు. మద్యాహ్నం 12 గంటలకు స్వామి వారి ఉత్సవ మూర్తులకు పాలు, పండ్లు,తేనే,పెరుగు,నెయ్యి,పంచదార,పలు రకాలైన పండ్ల రసాలు,సుగంధ ద్రవ్యాలతో స్నపన తిరుమంజనం(అభిషేకం),నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారికి పూల అలంకరణ,పట్టు వస్త్రాలను ఆలయ మాజీ ఛైర్మన్ చెన్నుతిరిపాల్ రెడ్డి, అనిత దంపతులతో పాటు జిల్లా సెంట్రల్ బ్యాంక్ మాజీ ఛైర్మన్ మెట్టుకూరు ధనుంజయ రెడ్డి,సంపూర్ణమ్మ,తానంచర్ల గ్రామానికి చెందిన డాక్టర్ చెన్ను క్రిష్ణ కిశోర్ రెడ్డి, శిల్పా చైతన్య,చెన్ను అశోక్ రెడ్డి,మాళవిక,రాపూరు సోసైటీ మాజీ ఆధ్యక్షుడు చెన్ను బాస్కర రెడ్డి,వెంకటరత్నమ్మ దంపతులు వ్యవహరించారు.ఈ కార్యక్రమంలోఆలయ ఉప కమీషనర్ జె.విజయ సాగర్ బాబు,ఆలయ ప్రధానార్చకులు రామయ్య స్వామి, పెంచలయ్య స్వామి,శశి స్వామి, మధు స్వామి,వినోద్ స్వామి, నాగరాజు స్వామి,ఆలయ సిబ్బంది, రాపూరు సిఐ యం.సుబ్రమణ్యం, ఎస్ఐ మాల్యాద్రీలు,పెద్ద ఎత్తున భక్తులు పాల్గోన్నారు.



## సింహ వాహనంపై దర్శనమిచ్చిన లక్ష్మీనరసింహస్వామి



**నెల్లూరు రూరల్, మే 19, ప్రభాతవార్త** నెల్లూరు రూరల్ మండలం నరసింహకొండ పై వేంచేసియున్న శ్రీ వేదగిరి లక్ష్మి నరసింహస్వామి వారి దేవస్థానం నందు ఆదివారం నాడు ఉదయం చప్పర ఉత్సవం గిరి ప్రదక్షిణ కార్యక్రమం, కార్యక్రమాలు ప్రధాన అర్చకులు భాస్కరా చార్యులు ఆధ్వర్యంలో వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య వైభవంగా జరిగాయి. ఉభయకర్తలుగా కొత్తపాలెం వాస్తవ్యులు బసిరెడ్డి విజయ్ కుమార్ రెడ్డి, సురేష్ రెడ్డి వ్యవహరించగా, అనంతరం స్వామి వారు భక్తులకు సింహ వాహనం పై దర్శనం ఇచ్చారు. ఉభయకర్తలుగా ఆమంచర్ల వాస్తవ్యులు నెట్టెం చిరంజీవి, భాస్కర్, రాజారావు వ్యవహరించగా పై పూజ కార్యక్రమాలులో కార్యనిర్వహణాధికారి వి. గిరికృష్ణ, అర్చక సిబ్బంది, దేవస్థానం గోశాలలోని గోవుల సంరక్షణ కొంకు సద్గురు యోగా అసోసియేషన్ చేత దాతల సహకారంతో ఎనిమిది స్తంభాలు, ఏర్పాటు చేయడం జరిగింది. ఏ కవిత సుళూరుపేట వారిచే నృత్య ప్రదర్శన వేగూరు లక్ష్మి శ్రేష్ఠ వారిచే కూచిపూడి నృత్య ప్రదర్శన భక్తులను అలరించాయి. వారాంతం కూడా కావడంతో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు.

## సత్యమ్మ తల్లికి విశేష పూజలు



**కలువాయి మే 19 ప్రభాతవార్త** తోపుగుంట గ్రామ శక్తి స్వరూపిణి శ్రీ సత్యమ్మ తల్లి అమ్మవారికి ఆదివారం విశేష పూజలు నిర్వహించారు. ఇటీవల ఆలయం నూతనంగా ప్రారంభం కావడంతో 41 రోజులుపాటు నిర్వహించే పూజా కార్యక్రమాలలో భాగంగా అమ్మవారికి పాలాభిషేకం,పంచామృతాభిషేకం, అదే విధంగా అష్టోత్తర సహస్రనామ పూజా కార్యక్రమాలను వేదపండితులు నిర్వహించారు. ప్రతి రోజు నిర్వహించే కార్యక్రమాలలో ఉభయకర్తలు ఇంటి నుండి సాంప్రదాయ బద్ధంగా అమ్మవారికి సారి సమర్పించి పూజలు నిర్వహించడం విశేషం. ఈకార్యక్రమానికి ఉభయకర్తలుగా మాదవరపు రాంబాబు,జ్యోతి మాదవరపు శ్రీహరి,బాలమ్మ దంపతులు వ్యవహారించారు. అదే విధంగా నెమలి పించంతో ప్రత్యేకంగా తయారు చేసిన అలంకరణ మాలను అమ్మవారికి కలువాయికి చెందిన చెవ్వు గోపాల్‌రెడ్డి,కమలమ్మ దంపతులు దేవస్థానానికి అందజేశారు. అనంతరం భక్తులకు తీర్ద ప్రసాదాలు అందజేశారు.

## ఏయిడ్స్ వ్యాధిగ్రస్తులను ప్రేమతో ఆదరిద్దాం..

**నెల్లూరు, మే 19, ప్రభాతవార్త – వైద్యం** ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులను ప్రేమతో ఆదరిద్దామని జిల్లా ఎయిడ్స్, లెప్రసీ, టీబీ అధికారి డాక్టర్ ఖాదర్‌వలి తెలిపారు. అంతర్జాతీయ ఎయిడ్స్ కాండిల్ లైట్ డేను పురస్కరించుకుని ఆదివారం రాత్రి వైద్యశాఖ ఉద్యోగులు సంతపేటలోని బీఈడి కళాశాల నుంచి వైద్యశాఖ కార్యాలయం వరకు క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. ఎయిడ్స్‌తో మృతి చెందిన రోగులకు 2 నిముషాలు మౌనం పాటించి సంతాపాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఖాదర్ వలి మాట్లాడుతూ ఎయిడ్స్‌తో మృతి చెందిన సభ్యులకు సంఘీభావాన్ని ప్రదర్శిస్తూ వారి కుటుంబ సభ్యుల బాధను తగ్గించే విధంగా ప్రజలు సహకరించాలని కోరారు. రానున్న రోజుల్లో హెచ్ఐవీ రహిత నెల్లూరు జిల్లాగా మార్చేందుకు వైద్యశాఖతో పాటు ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు కృషి చేయాలని కోరారు.

అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఐసీటిసి సెంటర్లలో ఉచితంగా హెచ్ఐవి పరీక్షలు చేస్తూ బాధితులకు ఎఆర్టీ సెంటర్ల ద్వారా ఉచితంగా మందులు అందచేస్తున్నామన్నారు. హెచ్ఐవీ కుటుంబ సభ్యుల పట్ల వివక్ష చూపరాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎస్ఎంఓ డాక్టర్ సురేంద్ర, డెమో అధికారి శ్రీనివాసులు, పిఎంపి అసోసియేషన్ అధ్యక్షులు శాఖవరపు వేణుగోపాలు, ఎయిడ్స్ నియంత్రణ విభాగం, ఆర్ఎంపి, ఎన్ఎస్‌పి ప్లస్ స్వచ్ఛంద సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

## వీళ్ళు అధికార పార్టీని ఎందుకు వీడారు..?

మనుబోలు, మే 19, ప్రభాతవార్త 2024 ఎన్నికల్లో మండలంలో కొన్ని రాజకీయ పరిణామాలు చోటుచేసుకున్నాయి. ఎన్నికలకు ముందు అధికార పార్టీని కొందరు నేతలు వీడటం చర్చనీయాంశమైంది. మండలంలోని పలు గ్రామాల్లో రాష్ట్ర వ్యవసాయ మంత్రి వర్యులు కాకాణి గోవర్ధన్‌రెడ్డి అనుచరులు అధికార పార్టీలో ఉన్న నేతలు ఉన్న ఫలంగా వైకాపాను వీడి తెలుగుదేశం పార్టీలోకి చేరడం పలువురిని ఆశ్చర్యానికి గురి చేసింది. మూడు నెలల ముందు కొందరు పార్టీ మారితే నెల ముందు మరికొందరు వైకాపాను వీడి తెలుగుదేశం పార్టీలోకి చేరడం పలువురిని ఆశ్యర్యానికి గురి చేసింది. వీరిలో ముఖ్యమైన వైకాపా నాయకులు, మాజీ ఎంపీపీ చేరెడ్డి పట్టాభిరామిరెడ్డి, వైఎస్సార్ పార్టీలో ఆరంభం నుంచి ఉన్నారు. మనుబోలు పంచాయతీలో వార్డు మెంబరు ఉప ఎన్నికల సమ యంలో ఆయన తెలుగుదేశం పార్టీ వార్డు మెంబరుకు మద్దతు ఇచ్చి అప్పటి నుండి సబ్బుగా ఉండి ఎలక్షన్ ముందు తెలుగుదేశం పార్టీలో నెల్లూరులో సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి నివాసంలో పార్టీలో చేరారు.

అలాగే వెంకన్నపాలెం గ్రామంలో అడపాల శివకుమార్‌రెడ్డి ఎన్నికలకు పది రోజుల ముందు తెలుగుదేశం పార్టీలో చేరి అందరికి షాక్ ఇచ్చారు. అదే గ్రామంలో వైకాపా నాయకుడు వాసిరెడ్డి రామిరెడ్డి బీజేపీ పార్టీలో పార్టీ అధ్యక్షురాలు పురందేశ్వరి సమక్షంలో చేరుతూ బద్దివోలు గ్రామంలో కొందరిని బీజేపీలోకి తీసుకెళ్లారు. అదే గ్రామంలో సురేంద్రరెడ్డి కూడా టీడీపీ కండువా కప్పుకున్నాడు. అలాగే జట్లకొండూరులో మాజీ సర్పంచ్ వెందోటి భాస్కర్‌రెడ్డి అధికార పార్టీని వీడి నెల్లూరు గాంధీనగర్‌లో సోమిరెడ్డి నివాసంలో సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి సమక్షంలో టీడీపీ కండువా కప్పుకున్నాడు. కాగితాలపూరు గ్రామంలో వైకాపా పార్టీని వీడి చాలా మంది తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగింది. అలాగే అక్కంపేట గ్రామంలో ఆ గ్రామ మాజీ సర్పంచ్, కాకాణి గోవర్ధన్‌రెడ్డి ముఖ్య అనుచరుడు వైఎస్సార్‌సీపీ నాయకుడు కిరణ్‌కుమార్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరడం సంచలనం సృష్టించింది. ఆయన కాంగ్రెస్ పార్టీలో చేరడమే కాకుండా కోవూరు అసెంబ్లీకి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి సర్వేపల్లి నియోజకవర్గంలో సంచలనం సృష్టించి పలువురిని ఆశ్చర్యానికి గురి చేశాడు.

ఈ ఏడాది 2024 ఎన్నికల్లో వీళ్ళంతా పార్టీలుమారడం, రాజకీయ పరిమాణాల్లో ఆశ్చర్యానికి ఆసక్తిని కలిగించాయి. ఉన్న పలంగా అధికార పార్టీని వీడి వీరు చేసిన సాహసం గురించి చర్చించుకుంటున్నారు. మొన్నటి వరకు అధికార పార్టీలో ఉండి మంత్రి దగ్గర భాగా పనులు చేయిం చుకుని అకస్మాత్తుగా తెలుగుదేశంపార్టీలో చేరడం పైన పలువురు గుసగుసలాడుతున్నారు. వీళ్ళంతా ఇప్పుడూతెలుగుదేశం పార్టీగెలవాలని ఆకాంక్షిస్తు న్నారు. మరో రెండు వారాల్లో జరిగే ఎన్నికల కౌం టింగ్‌లో తాము మద్దతిచ్చిన పార్టీ గెలవాలని వెయ్యి దేవుళ్ళకు మొక్కుకుంటున్నారు.

పరిమాణాలే రాజకీయాల పైన ఆసక్తికలిగించాయి.అలాగే మండల కేంద్రమైన మనుబోలులో అధికార పార్టీకి చెందిన కొందరు నాయకులు అధికార పార్టీలోనే కొనసాగుతూ తెలుగుదేశానికి ఇన్‌డైరెక్టుగా మద్దతు ఇచ్చారని చర్చ జరుగుతుంది. వైకాపాలో ఉంటూ సైకిల్‌కు ఓట్లు వేయమని చెప్పిన నాయకులు గురించి మనుబోలులో వాడివేడి చర్చ జరుగుతుంది.

## కోనలో నృసింహుని బ్రహ్మోత్సవాలకు శాస్త్రోక్తంగా అంకురార్పణ



పెంచలకోన(రాపూరు),మే19ప్రభాతార్త ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలోని శ్రీ పెనుశిల లక్ష్మీ నరసింహ స్వామి వారి బ్రహ్మోత్సవాలకుఆదివారం రాత్రి అంకురార్పణ నిర్వహించారు. స్వామి వారి ఆస్థానమండపంలో అంకురార్పణకు ముందుగా అనుజ్ఞ,వేదస్వస్తి,విష్వక్సే నారాధన,పుణ్యాహావచనం,సేనాపధి ఉత్సవం నిర్వహించారు. స్వామి వారి ఉద్యానవనంనుండి పుట్టమట్టిని తీసుకువచ్చి స్వామి వారి బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ కార్యక్రమాన్ని వేదపండితులు,వేదమంత్రోచ్ఛరణల మధ్య శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉప కమీషనర్ జె. విజయ సాగర్ బాబు, ఆలయ ప్రధానార్చకులు రామయ్య స్వామి, పెంచలయ్య స్వామి, శశి స్వామి, మధు స్వామి,వినోద్ స్వామి, నాగరాజు స్వామి, తదితరులున్నారు. బ్రహ్మోత్సవాలలో నేడు బ్రహ్మోత్సవాలలో బా గంగా సోమవారం ఉదయం 7 గంటలకు తిరుచ్చి ఉత్సవం,ఉదయం 9.30కిబ్రహ్మో త్సవాలకు సకల దేవతలను ఆహ్వానిస్తూ ధ్వజరోహణం,సాయంత్రం 6 గంటలకు స్వామి వారి ఉత్సవమూర్తులకు స్నపన తిరుమజనం,రాత్రి 7 గంటలకు సహస్రదీపాలంకరణ సేవ,రాత్రి 9 గంటలకు శేషవాహన సేవ నిర్వహిస్తారు.



## బోగోలులో సుందరయ్య వర్ధంతి



**బిట్రగుంట, మే 19 ప్రభాతవార్త** మండల కేంద్రమైన బోగోలులోని సిపియం కార్యాలయంలో ఆదివారం కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మజ్జిగ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. సిఐటియు జిల్లా కమిటీ కార్యదర్శి ఎస్.కె.రెహనాబేగం, మండల సిపియం కార్యదర్శి తుమ్మల వెంకయ్య, నేతలు ఎస్.కె.బాదుల్లా, ఉప్పాల యల్లయ్య, దమ్ము భాస్కర్, ఇ.శీనయ్య తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ శ్యామ్‌సుందరనాయుడు మృతదేహాన్ని సందర్శించిన నేతలు



**కావలి, మే 19 ప్రభాతవార్త** మాజీ సర్పంచ్ గొట్టిపాటి శ్యామ్‌సుందర్‌నాయుడు మృతదేహాన్ని ఆదివారం కావలి టిడిపి నేతలు సందర్శించి పూలమాలలు వుంచి నివాళులర్పించారు. జలదంకి మండలం గట్టుపల్లి చింతలపాళెం గ్రామ వాస్తవ్యులు శ్యామ్‌సుందర్‌నాయుడు ఈ రోజు మృతి చెందారు. కావలి టిడిపి నియోజ కవర్గ నేత, రాష్ట్ర ఉపాధ్యక్షులు మాలేపాటి సుబ్బానాయుడు, టిడిపి జిల్లా రైతు విభాగం ఉపాధ్యక్షులు బొటగుంట శ్రీహరినాయుడు, కావలి కమ్మ సేవా సంఘం అధ్యక్షులు మాకినేని మాల్యాద్రినాయుడు తదితరులు సందర్శించి సంతాపం వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## ఉపాధి హామీ కూలీలకు వసతులు కరువు

**ఉలవపాడు, మే 19, ప్రభాతవార్త** పేద ప్రజలకు పని కల్పించాలని కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెట్టింది కాని ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ కూలీలకు కల్పించాల్సిన వసతులు ఏర్పాటు చేయడంలో పూర్తి స్థాయిలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. ముందే రెండో కారు లేదు, పనులు లేవు. దీంతో పేద ప్రజలందరూ ఉపాధి హామీ పనులకు వస్తున్నారు. అయితే వేసవి కాలం కావడంతో ఉదయం 7గంటల నుండి ఎండ తీవ్రత ఎక్కువగా ఉంటుంది. ఉపాధి హామీ పనులు చేసే కూలీలు సేద తీరేందుకు టెంటులు లేవు, కనీసం ఫస్ట్‌ఎయిడ్ బాక్స్ లేదు. వేసవి తాపాన్ని తట్టుకునేందుకు ఇచ్చే ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఇవ్వడం లేదు. రాజుపాలెం, కరేడు పలు గ్రామాల్లో చెరువుల్లో పనులు ముమ్మరంగా ఉపాధి హామీ పని కింద జరుగుతున్నాయి. కూలీలు పనులు చేసిన తరువాత చేతులు జిలలు వస్తున్నాయని చెబుతున్నారు. కనీసం దానికి సంబంధించిన మెడికల్ ట్రీటిమెంట్ ఇచ్చే నాధుడు కూడా లేరు. పేద ప్రజలంటే ఇంత చులకనా అని పలువురు విమర్శలు చేస్తున్నారు.

## శారీరక దృఢత్వానికి క్రీడలు దోహదం



**ఉలవపాడు, మే 19, ప్రభాతవార్త** శారీరక దృఢత్వానికి మానసిక వికాసానికి క్రీడలు ఎంతో దోహదపడతాయని ఉలవపాడు శాఖా గ్రంధాలయాధికారి దాసరి కోటేశ్వరరావు అన్నారు. వేసవి విజ్ఞాన శిక్షణ తరగతుల్లో భాగంగా విద్యార్థులతో ముందుగా పుస్తక పఠనం చేయించి జనరల్ నాలెడ్జ్ పై పిల్లలు సామర్థ్యాలను పరీక్షించి అనంతరం పిల్లల మానసిక ఆనందం కోసం ఖోఖో ఆటను ఆడిపించడం జరిగింది. అనంతరం పిల్లల అందరికి కూల్ డ్రింక్స్ పంపిణీ చేయడం జరిగింది. 35 మంది విద్యార్థులు పాల్గొన్నారు. సోమవారం క్విజ్ కాంపిటేషన్ పోటీలు నిర్వహిస్తామని గ్రంధపాలకుడు దాసరి కోటేశ్వరరావు తెలిపారు.

## ఘనంగా పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి వేడుకలు



**ఉలవపాడు, మే 19, ప్రభాతవార్త** దక్షిణ భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత, సీపీఎం అఖిల భారత వ్యవస్థాపక కార్యదర్శి కామ్రేడ్, పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతి సందర్భంగా ఆదివారం ఉదయం ఉలవపాడులోని వరిగ చేను సంఘం వద్ద సీపీఎం జెండాను సీపీఎం మండల నాయకురాలు కొమరగిరి శేషమ్మ ఆవిష్కరించారు. అనంతరం పుచ్చలపల్లి సుందరయ్య చిత్రపటానికి పూలువేసి సీపీఎం కార్యకర్తలు అంతా జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీపీఎం ఉలవపాడు మండల కార్యదర్శి జీవీబీ కుమార్ మాట్లాడుతూ సుందరయ్య తాను ఉన్నత కుటుంబంలో జన్మించినా తన జీవితాంతం అట్టడుగు వర్గాల అభ్యున్నతకై కృషి చేశాడని సుందరయ్య ఔన్నత్యాన్ని గురించి వివరించారు. తన గ్రామంలో అంటరాని తనానికి వ్యతిరేకంగా తన చిన్న నాటి నుండే సహపంక్తి భోజనాలు పెట్టారని, కూలి రేట్లు పెంపుదలకు కృషి చేశారని తెలిపారు. సుందరయ్య నిస్వార్ధ ప్రజాసేవకుడని, 5 సంవత్సరాలు పార్లమెంటు సభ్యులుగా 15 ఏళ్లుగా శాసనసభ్యుడిగా పనిచేసిన సైకిల్ మీదే వెళ్లాడని తెలిపారు. తన యావదాస్తిని పేద ప్రజలకు పంపిణీ చేసిన నిస్వార్ధ ప్రజాసేవకుడని పేర్కొన్నారు. వీర తెలంగాణ సాయుధ పోరాటానికి నాయకత్వం వహించి 10 లక్షల ఎకరాలు భూమి లేని నిరుపేదలకు దక్కే విధంగా కృషి చేశారని తెలిపారు. నేటి ఆధునిక సమాజంలో సుందరయ్య జీవితం ఎంతో ఆదర్శప్రాయమని తెలిపారు. ఆయన ఆశయ బాటలో నడవాలని కోరారు. సీపీఎం కార్యకర్తలు కొమరగిరి శ్రీను, నాగేశ్వరమ్మ, కే.నాగరాజు, శివమ్మ, యశోద, వై.వెంకట రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## వేసవిలో పశు సంరక్షణ పట్ల ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి



**కోవూరు, మే 19 ప్రభాతవార్త** : గ్రామీణ ప్రాంతాల్లో ప్రధానంగా ఈ వేసవిలో పశువుల సంరక్షణ పట్ల పాడి రైతులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని పశు సంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ కృష్ణమౌర్య అన్నారు. స్థానిక పశు సంవర్ధక శాఖ కార్యాలయంలో ఆదివారం ఆయన మాట్లాడుతూ వాతావరణంలో అధిక ఉష్ణోగ్రతల వలన పశువులు డీహైడ్రేషన్‌కు గురవుతాయన్నారు. అదేవిధంగా శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు పడతాయన్నారు. దీంతో పాటు వణుకుతూ, తూలుతూ ఉంటాయన్నారు. అధిక ఉష్ణోగ్రత కారణంగా పశువుల నోటి నుంచి సొంగ కూడా వస్తుందన్నారు. ఇటువంటి లక్షణాలు కనిపిస్తే పశువుకు సరిపడా పచ్చిగడ్డి అందించాలన్నారు. పశువులకు వేడి సోకకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పశువులను ఉదయం 6 నుంచి 10 గంటల లోపు మాత్రమే పచ్చికబయలులో మేపాలి. అదేవిధంగా సాయంత్రం 4 నుంచి 6 వరకు ఇదే పద్దతి కొనసాగించాలన్నారు. పాకలో పశువులు ఉన్నప్పు దు ఆ ప్రాంతాన్ని తడిపేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. వేడి గాలులు ఎక్కువగా ఉన్నప్పుడు పాకలో ఉన్న పశువులపై సోకకుండా గోతాలు కట్టి నీరు చల్లి తగు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రస్తుతం ఈ సీజ న్‌లో గాలికుంటు వ్యాధి సోకే అవకాశం ఉందని, ఇప్పటికే తమ సబ్ డివిజన్‌లో గాలికుంటు వ్యాధి టీకాలు ఇవ్వడం జరిగిందన్నారు. డీహైడ్రేషన్‌కు పశువు గురైతే ఖనిజ లవణాలు బయటకు వచ్చి ఇబ్బంది పడు తుందని, ఇటువంటి పరిస్థితుల్లో ఖనిజ లవణాలు ఉన్న సెలైన్‌ను పశువుకు అందించాలన్నారు.

# మాలకొండలో భక్తులపాలిట కల్పతరువైన శ్రీ మాల్యాద్రిలక్ష్మీనరసింహస్వామి

### ఈ నెల 25న మాలకొండస్వామి జయంతి ఈ సందర్భంగా ప్రత్యేక కధనం



**వలేటివారిపాలెం మే 19, ప్రభాతవార్త** నెల్లూరు జిల్లా వలేటివారిపాలెం మండలంలోని మాల కొండనందు నరనారాయణుల్లో ఒకరైన శ్రీ మాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామి తన దేవేరి శ్రీ మహాలక్ష్మీతో కొలువై భక్తుల పాలిట కల్పతరువైఉన్నారు .రాష్ట్రంలోని అన్ని దేవాలయాల్లో కంటె ఈ ఆలయానికి ప్రత్యేకత ఉంది. వారంలో ఒక శనివారం మాత్రమే ఈ ఆలయంలో మానవులకు పూజాకార్యక్రమాలు నిర్వహిస్తుంటారు. మిగిలిన ఆరు రోజులు దేవతలు, మునులు అవసరార్ధం ఆలయతలుపులు మూసివేస్తారు. ఏడాదికి సుమారు రూ.15కోట్ల మేర ఆదాయం వస్తుంది. దీంతో వేలాది మంది భక్తులు తమ కోరికల తీర్చుకొను నిమిత్తం ప్రతి శనివారం మాలకొండకు వచ్చి స్వామివారిని మనోనిష్టతో పూజిస్తుంటారు. ఎంతో పురాతన ప్రాశస్త్యం గల ఈ ఆలయంను 13వ శతాబ్దంలో విజయనగర సామ్రాజ్యాధి పతులు రెడ్డిరాజులు, చోళరాజులు నుంచి చుండి సంస్థానాధీశులు సైతం స్వామివారిని పూజించి పునీతులైనట్లు సమాచారం. 16వశతాబ్దంలో ఆలయానికి చుండి రాజులు కుడ్యం నిర్మించినట్లు స్థలపురాణం చెపుతుంది. అదేవిధంగా అనేక మంది రాజకీయ, సినీరంగ ప్రముఖులు కేంద్రరాష్ట్ర మంత్రు లు, న్యాయమూర్తులు, ఐఎఎస్, ఐపీఎస్ అధికా రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు తరచూ స్వామి వా రిని పూజించడం గమనార్హం. ఇంతటి ప్రాశస్త్యంగల ఈ ఆలయంలో "ప్రతి ఏడాది వైశాఖశుద్ధ చతుర్ధశి రోజు స్వామివారి జయంతి. అయితే జయంతి సమీపంలోని శనివారం మాలకొండలో నరసింహ జయంతిని ఘనంగా నిర్వహించడం ఆనవాయితీ. ఆ రోజు స్వామివారిని చిత్తశుద్ధితో పూజిస్తే తమ తమ కోరికలు ఖచ్చితంగా తీరతాయన్న నమ్మకం భక్తుల్లో అధికంగా ఉంటుంది. జయంతి రోజు భక్తులు అధిక సంఖ్యలో మాలకొండకు హాజరవుతుం టారు. ఇం దులో బాగంగానే ఈ నెల 25వ తేదీన స్వామి వారి జయంతి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తున్న ట్లు ఆలయ డిప్యూటీ కమీషనర్ కె.బి శ్రీనివా సరావు తెలిపారు. ఈ కార్యక్రమానికి కందుకూరు శాసన సభ్యులు మరియు మాజీ మంత్రివర్యులు మానుగుంట మహీధర్‌రెడ్డితోపాటు పలువురు ప్రముఖులు హాజరు కానున్నారు. జయంతి సందర్భంగా స్వామివారి మహిమను తెలియపరిచే పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ జయంతి ఉత్సవాలను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ఆయన భక్తులకు సూచించారు.

మాలకొండలో స్వామివారు ఎలా వెలిశారంటే... ఒకానొక సందర్భంలో శ్రీ మన్నారాయణ స్వావి వారితో లోకమాత శ్రీమహాలక్ష్మీ ఇలా అన్నారట...." స్వామీ..! భూలోకంలో జనులకు దివ్యక్షేత్రం అందుబాటులో లేక, మోక్షమార్గం తెలియక జనన మరణ సంసారంలో గిర్రున తిరుగుతూ బాధలు పడుతున్నారని, కలియుగంలో దైవనామోచ్చరణ చేస్తేనే సర్వపాపములు పటాపంచలై ముక్తిమార్గం సులభతరమవుతుందని, అందుకు అవసరమైన దివ్యక్షేత్రాన్ని ప్రసాదించమని" కోరినట్లు స్థలపురాణం చెపుతుంది. అమ్మవారి కోరిక మేరకు దివ్యక్షేత్రం ఏర్పాటుకు స్వామివారు అంగీకరిం చారట. తన ఇష్టసఖియైన 'వనమాల'ను భూలోకంలో సుందరమైన పర్వతంగా రూపుదాల్చమని ఆజ్ఞాపించారట. దీంతో వనమాల మాలకొండ ప్రాంతం లో 'మాల్యాద్రి'గా ప్రకృతి సౌందర్యంగా రమణీయ తతో రూపాంతరం చెందిందట. తదుపరి స్వామి వారు అమ్మవారితో కలిసి నరసింహస్వామిగా రూ పాంతరం చెంది ఒకచేత సుదర్శన చక్రం, మరొక చేత శంఖం, ఇంకొక చేయిచుట్టి శ్రీమహాలక్ష్మీని తొడపై కూర్చొండ బెట్టుకొని, భక్తజనులుకు అభయ మిస్తూ మాలకొండలో వేంచేసినట్లు స్థలపురాణం చెపుతుంది.

**మాలకొండ ప్రత్యేకతలు**: ప్రకృతి సౌందర్యం: మాలకొండలో ప్రకృతి సౌందర్యంకు కొదువలేదు. పెద్దపెద్ద బండలు. ఆ బండలపై నిత్యం పచ్చని చెట్లు. చిన్న ఆదారంతో నిలిచిన గొడుగు బండ ప్రత్యేకత చూస్తే గానీ తనివి తీరదు. అమ్మవారి ఆలయమార్గంలో పెద్ద బండ రెండుగా చీలిన మెట్ల దారి. ఎంతటి లావుపాటి వారికైనా ఈ దారిన గల మెట్లు ఎక్కిపోవడానికి అనువుగా ఉంది. ఆలయ ప్రాంగణంలో ఒకప్పటి గుహల, లోయలు, కొనేర్లు ఒకటేమిటి లెక్కలేనన్ని వింతలు. విశేషాలు. వీటి ఆనవాళ్లు సైతం కనమరగవుతున్నాయి.

**మహిమాన్వితుడు మాలకొండస్వామి:** శ్రీ మాల్యాద్రిలక్ష్మీనరసింహస్వామి మహిమాన్వి తుడుగా ప్రతీక. స్వామివారిని మనోనిష్ఠతో పూజిస్తే తమ తమ కోరికలు నెరవేరతాయన్న నమ్మకం భక్తుల్లో బలంగా ఉంది. అదీ స్వామవారి జయంతి నాడు పూజిస్తే ఫలితం అమోఘమని పలువురు చెపుతుంటారు. ఇందులో బాగంగానే తరతరాలుగా భూపతులెందరో స్వామివారిని సేవించినట్లు స్థల పురాణం చెపుతుంది. విజయనగర సామ్రాజ్యా దిపతులు, చోళరాజులు, రెడ్డిరాజులు, చుండి జమిందారీలు, స్వామివారిని పూజించి పునీతులైనట్లు సమాచారం. అదేవిధంగా కేంద్రరాష్ట్రమంత్రులు, న్యాయమూర్తులు, ఐఎస్, ఐపీఎస్ అధికా రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ లు, రాజకీయ, సినీరంగ ప్రముఖులు తరచూ స్వామివారిని పూజించడం గమనార్హం.

**లక్ష్మక్కపేట ప్రత్యేకత:** మాలకొండలో కొండశిఖరం పైగల లక్ష్మీ అమ్మవారి ఆలయాన్ని లక్ష్మక్కపేటగా పిలుస్తారు. ఇక్కడకు వచ్చిన భక్తులు అమ్మవారి ఆలయాన్ని తప్పనిసరిగా సందర్శిస్తారు. ఈ ఆలయంకు ఓ చరిత్ర ఉంది. నరసింహస్వామి లక్ష్మీదేవితో మాలకొండలో పర్యటించే ఒకానొక సమయంలో స్వామివారు వేటకు వెళ్లారు. అక్కడ ఓ చెంచువనితను వరించినట్లు పురాణం చెప్తుంది. ఈ విషయం గమనించిన అమ్మవారు కోపోద్రిక్తులై అలకపూని కొండపైకి వెళ్తుండగా పెద్ద బండ రెండుగా చీలి దారి ఇచ్చిందట. ఈ దారినే అమ్మవారు కొండ శిఖరముపైకి వెళ్లిందట. నేటికీ ఈ దారినే భక్తులు అమ్మవారి ఆలయంకు వెళ్తుంటారు. ఎంతటి స్థూలకాయులైన ఈ దారిన సునాయసంగా నడవడం ఇక్కడి ప్రత్యేకత.

**శనివారమే పూజలు ...ఎందుకంటే:** ఎక్కడా ఏ దేవాలయంలో లేనివిధంగా మాలకొండలో శనివారం ఒక్క రోజే భక్తుల దర్శనానికి అవకాశం ఉంది. మిగిలిన ఆరు రోజులు స్వామి వారి తలుపులు మూసివేసిఉంటాయి. ఈ సమయంలో కొండపైన నిర్మానుష్యం. అటవీప్రదేశం కావడంతో జంతువులు నడయాడ తుంటాయి. మునీశ్వరులు, దేవతలు పూజచేస్తుం టారని ప్రతీక. అగస్త్యమహాముని మాలకొండలో తపస్సు చేస్తూ ఈ మేరకు స్వామివారికి విజ్ఞప్తిచేసినట్లు పెద్దలు చెపుతారు. మునివర్యుల కోరిక మేరకు స్వామివారు ప్రతి శనివారం మానవపూజకు కేటాయించినట్లు ప్రతీక.

**సౌకర్యాలు :ప్రత్యేక క్యూ, దర్శన ఏర్పాట్లు:** ప్రతి శనివారం సుమారు 5 నుంచి 7వేలమందికి పైగా భక్తులు స్వామివారిని దర్శించి పూజాకా ర్యక్రమాలు నిర్వహి స్తుంటా రు. శ్రావణ మాసం, జయంతి తదితర ప్రత్యేక సందర్బాలలో 30వేలదాకా హాజరవుతుంటారు. భక్తులకు ఉచిత దర్శనంతోపాటు రూ.100ల టికెట్‌తో ప్రత్యేక దర్శన సౌకర్యం ఉంది. స్టెయిన్‌లెస్ స్టీల్‌తో క్యూ లైన్ ఏర్పాటుచేశారు. అలసట చెందిన భక్తులు క్యూలో కూర్చోడానికి స్టీల్‌రాడ్స్‌తో బల్లలు ఏర్పాటు చేశారు. మజ్జిగ మంచినీటి వసతి కల్పించారు. గర్భగుడి ప్రాంగణంలో సెంట్రలైజ్‌డ్ ఏసీ సౌకర్యం ఉంది. ఎండావానలను తట్టుకోవడానికి గాల్విన్‌షెడ్‌లు ఏర్పాటుచేశారు. వయోవృద్ధులు, దివ్యాంగుల సౌకర్యార్ధం ఉచిత వాహనసౌకర్యం కల్పించారు. దీంతో రెండు మూడు గంటల్లోపే స్వామివారి దర్శనానికి అవకాశం ఉంది.

**వేలమందికి ఉచితఅన్నదానం:** దర్శనానికి హాజరైన భక్తులకు లేదనకుండా ప్రతి శనివారం ఉచిత అన్నదానం కార్యక్రమం నిర్విఘ్నంగా కొనసాగుతుంది. గతంలో నామమాత్రంగా బఫే సిస్టంలో సుమారు నాలుగైదొందల మందికిలోపు వడ్డించేవారు. దీంతో అటవీ ప్రదేశంలో వేలాది మంది బోజనానికి ఇబ్బందిపడేవారు. ఇటీవల కాలంలో శాసనసభ్యులు మహీధర్‌రెడ్డి సూచన మేరకు ఉచిత అన్నదానంలో సమూల మార్పులు చేపట్టారు. ఉచిత భోజనం, టిఫన్ కార్యక్రమం నిర్విరామంగా నిర్వహిస్తున్నారు. నాణ్యతాప్రమాణాలు, శుచిశుభ్రతతో కూడిన టేబుల్ భోజనం ఏర్పాటుచేశారు. సిబ్బంది కొరతతో నిర్వహణలో సేవకులకు అవకాశం కల్పించారు. దీంతో పరిసర ప్రాంతాలలోని పలువురు సేవకులు అన్నప్రసాదాలను వడ్డిస్తుండడం గమనార్హం.



### మాలకొండ అభివృద్ధికి కృషి-ఎమ్మెల్యే

మాలకొండ స్వామి మహిమాన్వితుడని ఎమ్మెల్యే మహీధర్‌రెడ్డి అన్నారు. స్వామి వారిని చిత్త శుద్ధి, భక్తి శ్రద్దలతో పూజిస్తే వారి వారి మనోరధాలు ఫలిస్తా యన్నారు. దీంతో దేవాలయంలో భక్తుల రద్దీ నిరంతరం పెరుగుతుంది. ఈ రద్దీ దృష్ట్యా భక్తు లకు అనుగుణంగా సౌకర్యాల కల్పనకు అధికప్రాధాన్యత ఇస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఇటీవల సుమారు రూ.9కోట్లతో పలు వసతు లు. సౌకర్యాలు మెరుగుపరస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం స్వామివారి జయంతి కార్యక్రమంలో భక్తులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాల్సిందిగా ఆయన భక్తులకు విజ్ఞప్తి చేశారు.



### 25న జయంతి ఉత్సవం: డిప్యూటీ కమీషనర్

ఈ నెల 24,25వ తేదీలలో స్వామి వారి జయంతి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ డిప్యూటీ కమీషనర్ కె.బి శ్రీనివాసరావు తెలి పారు. ఈ సంద ర్భంగా భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సకల సౌకర్యాలు కల్పిస్తున్నట్లు చెప్పారు. జయంతి రోజున స్వామివారిని చిత్తశుద్ధితో పూజిస్తే సత్ఫలి తాలుంటాయని ఆయన తెలిపారు. ఇందుకు ఉదాహరణలు కోకొల్లలన్నారు. 24,25వ తేదీలలో కొండ కింద చెంచునాటకంతోపాటు పలు సాంస్కృతిక కార్యక్రమాలు, గ్రామోత్సవం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా పెంట్రాల గ్రామవాస్తవ్యులు చంద్ర కొండయ్య గారి జ్ఞాపకార్ధం వారి కుమారులు మల్లికార్జునరావురమేష్‌లు, హైదరాబాద్ వాస్తవ్యులు ముళ్లపాటి మాల్యాద్రి లక్ష్మీ నరసింహం ఉచిత అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ఉత్సవాలను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ఆయన భక్తులకు సూచిం

## కప్పరాళ్ళతిప్పలో పోలీస్ సోదాలు



**బిట్రగుంట, మే 19 ప్రభాతవార్త** బోగోలు మండలం కప్పరాళ్ళతిప్ప గ్రామంలో ఆదివారం పోలీసులు ఆకస్మికంగా సోదాలు నిర్వహించారు. సార్వత్రిక ఎన్నికల అనంతరం ఎన్నికల కౌంటింగ్ ప్రారంభంకానున్న నేపధ్యంలో సమస్యాత్మక ప్రాంతమైన తిప్పలో మారణాయుధాలు వంటివి ఏవైనా కలిగి వున్నారనే ఉద్దేశంతో ప్రతి ఇల్లు గాలించి జల్లేడపట్టారు. కావలి డిఎస్పీ వెంకట రమణ ఆధ్వర్యంలో కావలి రూరల్ సిఐ బి.నాగభూషణం పర్యవేక్షణలో బిట్రగుంట, అల్లూరు, దగదర్తి ఎస్ఐలు బొజ్యా, శ్రీనివాసరెడ్డి, మరిడి నాయుడు, సిబ్బంది ఈ సోదాలలో పాల్గొన్నారు. పోలీస్ సోదాలలో ఎలాంటి పత్రాలు లేని ఏడు మోటార్‌సైకిళ్ళను స్వాధీనపర్చుకున్నారు.

## భూగర్బ జలాలను పెంపొందించేందుకు చర్యలు చేపట్టండి

**అల్లూరు, మే 19 ప్రభాతవార్త** అల్లూరు మండలంలో భూగర్బ జలాలు పెంచేందుకు చర్యలు చేపట్టాలని అధికారుల్ని స్థానిక ప్రజలు వేడుకుంటున్నారు. అల్లూరు నగర పంచాయతీ పరిధిలో, మండలంలోని పంచాయతీలలో భూగర్బ జలాలు పెంచే భాగంలో కొత్త ఇళ్ళ నిర్మాణాలు చేపడుతున్న వారికి ఇంకుడు గుంతలు నిర్మించుకుంటేనే నిర్మాణాలకు అనుమతులు ఇవ్వాలని కోరారు. అలాగే జగనన్న ఇళ్ళ నిర్మాణాలు చేస్తున్న అధికారులు, కాంట్రాక్టర్లు పైపుల ద్వారా ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయాలని తెలిపారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో ఇంకుడు గుంతలు నిర్మించే విధంగా చూడాలని తెలిపారు. ఇంకుడు గుంతలు నిర్మించుకుంటే భూగర్బ జలాలు పెరిగి మందు వేసవిలో నీటి ఎద్దడిని ఎదుర్కొనేలా ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. ఇంకుడు గుంతలు వల్ల భావితరాలకు భూగర్బ జలాలు అందించిన వారవుతారని తెలిపారు. ఇప్పటికైనా అల్లూరు మండలంలోని ప్రజలకు అవగాహన కల్పించేందుకు అధికారులు చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. జలం లేనిదే మనిషి మనుగడ సాధ్యం కాదని గుర్తించాలని కోరారు. పక్క రాష్ట్రాలు భూగర్బ జలాలు అడుగంటి సాగునీటికి నానా అవస్థలు పడుతున్నారన్న విషయాన్ని గుర్తించుకోవాలని తెలిపారు.

## ప్రశాంతి రెడ్డి గెలుపు కోసం పనిచేశాం



**విడవలూరు, మే 19, ప్రభాతవార్త:** స్థానిక ఎన్నికల్లో కోవూరు నియోజకవర్గం టిడిపి ఉమ్మడి అభ్యర్ధి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గెలవబోతోంది ఎంపీ అభ్యర్ధిగా ప్రభాకర్ రెడ్డి గెలవడం రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు బాధ్యతలు స్వీకరిస్తారని మాజీ సర్పంచ్ సమాధి శ్రీనివాసులు, పాశం శ్రీహరి రెడ్డి, చెముకుల శ్రీనివాసులు వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ముఖ్యమంత్రి చేసిన పనులు కంటే నూతనంగా ఏర్పడే ముఖ్యమంత్రి బాబు గారని కొనియాడారు. ప్రజలకు రాష్ట్ర అభివృద్ధి పెంపొందాలంటే టిడిపి ప్రభుత్వం రావాలని తెలిపారు. జరిగిన ఎన్నికల్లో విడవలూరు మండలంలో 15000 మెజార్టీ రావడం తధ్యమని గెలిచేది టిడిపి ప్రభుత్వం వారు తెలియజేశారు. అంతకముందు టిడిపి గెలుపు అని సంబరాలు మండలంలో జరుపుకున్నారు

## సబ్సిడిపై పచ్చిరొట్ట విత్తనాలు పంపిణీ

**వరికుంటపాడు, మే19, ప్రభాతవార్త** : పంట భూములకు ఎంతో ఉపయోగకరమై, నేలను సారవంతంగా మార్చే పచ్చిరొట్ట విత్తనాలను 50 శాతం సబ్సిడితో రైతులకు అందించడం జరుగుతుందనీ మండల వ్యవసాయాధికారి వి.రవికుమార్ ఓ ప్రకటనలో తెలిపారు. 50 శాతం సబ్సిడి పోను 10 కేజీల జీలగలు 440 రూపాయలకు, 10 కేజీల జనుములు 440 రూపాయలకు, 8 కేజీల పిల్లి పెసరలు 536 రూపాయలకు ఆయా రైతు భరోసా కేంద్రాల్లోని వ్యవసాయ సహాయకుని ద్వారా నగదు చెల్లించి ఆన్‌లైన్ నందు రిజిస్ట్రేషన్ చేసుకోవాలనీ తెలిపారు. రసాయన ఎరువుల వాడకం వలన భూమిలోని సహజ సిద్దమైన పంటలకు మేలు చేసే సూక్ష్మజీవులు అంతరించటంతో పాటు పంట పొలాలు నిస్సారమవుతున్నటువంటి తరుణంలో పచ్చిరొట్ట ఎరువులను వాడినట్లయితే భూమిలో సేంద్రియ కర్బన శాతం పెంచడంతో పాటు స్థూల మరియు సూక్ష్మ పోషకాలను మొక్కలకు అందుబాటులో ఉంచుటకు తోడ్పాడుతాయని ఎ.ఓ రవికుమార్ తెలిపారు అలాగే సమస్యాత్మకమైన చౌడు భూములలో పచ్చిరొట్ట ఎరువులు సాగు రైతులకు ఎంతో మేలు చేస్తాయనీ తెలిపారు.

## కొనసాగుతున్న బెట్టింగులు..అత్యధిక శాతం టీడీపీ మెజార్టీ పైనే

**ఉలవపాడు, మే 19, ప్రభాతవార్త** సార్వత్రిక ఎన్నికలు ముగిసి ఆరు రోజులు దాటినా ఇంకా బెట్టింగులు జోరు మాత్రం కొనసాగుతూనే ఉంది. రాష్ట్రంలో ప్రభుత్వ ఏర్పాటుపై ఇరు పార్టీల నేతలు ఎవరిది మారితే బెట్టింగులు పెడుతున్నారు. ఇంకా కందుకూరు నియోజకవర్గానికి సంబంధించి ఎన్నికల నోటిఫికేషన్ రాకముందు నుంచే బెట్టింగులు మొదలయ్యాయి. ఎన్నికలు ముగిసిన తర్వాత ఆరు రోజులుగా రెండు పార్టీల నాయకులు గ్రామాల వారీగా లెక్కలు వేసుకుని బెట్టింగ్‌లకు సిద్ధమవుతున్నాఉ. టీడీపీ కూటమి అభ్యర్ధి ఇంటూరి నాగేశ్వరరావు విజయం విషయంలో తక్కువ జరుగుతుండగా 15 వేల మెజార్టీ చుట్టూ ఎక్కువ బెట్టింగులు సాగుతున్నట్లు తెలుస్తోంది. ఇంకా మండలాల వారీగా కూడా మెజార్టీపై ఎక్కువ జరుగుతున్నట్లు సమాచారం. గ్రామాల్లో కూడా కొంత మంది బెట్టింగులు పెడుతున్నట్లు తెలుస్తుంది. వెలువడే వరకు బెట్టింగులు కొనసాగే అవకాశం ఉంది.

## వార్త పత్రికలు చదవడం ద్వారా విజ్ఞానం పెరుగుతుంది



**రాపూరు, మే19ప్రభాతవార్త** ప్రతి నిత్యం వార్త పత్రికలు చదవడం ద్వారా విద్యార్ధులకు విజ్ఞానం పెరుగుతుందని రాపూరు గ్రంధాలయ అధికారిణి జె.ధనమ్మ తెలిపారు. వేసవి శిక్షణా తరగతులలో బాగంగా ఆదివారం ఆమె విద్యార్ధులక వార్త పత్రికలు పఠనంద్వారా చేకూరే లాబాలను వివరించారు. ప్రతి ఒక్కరు వార్త పత్రికలను చదవడం ద్వారా సమాజంలో జరుగుతున్న మార్పులు, కొత్త, కొత్త అవిష్కరణలు, ప్రముఖల జీవిత చరిత్రలు తెలుస్తాయని తెలిపారు. ప్రతి విద్యార్ధి వేసవిలో గ్రంథాలయాలకువచ్చి పుస్తక పఠనంపై దృష్టిసారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయ సహాయకుడు కె.వెంకటేశ్వర్లు తదితరులున్నారు.

## వాకర్స్ ఆధ్వర్యంలో మన ఊరు-మన డాక్టర్లకు సన్మానం



**బిట్రగుంట, మే 19 ప్రభాతవార్త :** బిట్రగుంట వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బోగోలు మండలానికి చెందిన వివిధ ప్రాంతాలలో పనిచేస్తూ పలు విభాగాలకు చెందిన వైద్యులను ఘనంగా సత్కరించారు. రైల్వే ఇన్స్‌టిట్యూట్ గ్రౌండ్ నందు వీరందరికి వాకర్స్ అసోసియేషన్ సభ్యులు శాలువాలు కప్పి వారి సేవలను ప్రశంసించి సత్కరించారు. వైద్య రంగంలో విశేష ప్రతిభ కనపరుస్తూ ప్రజల ఆరోగ్యం కోసం అహర్నిశలు శ్రమించే వైద్యులను వారు సత్కరించారు. సన్మానింపబడిన వారిలో ప్రభుత్వ ఆయుర్వేద వైద్యాధికారి డాక్టర్ చంద్రశేఖర్, అసిస్టెంట్ ప్రభుత్వ ప్రొఫెసర్ డాక్టర్ విజయేంద్ర, డాక్టర్ ఆనందసాగర్, డాక్టర్ వై.వి.చలపతిరావులతో పాటు డెంటల్, గైనిక్ సర్జన్, హోమియోపతి, చర్మవ్యాధులకు సంబంధించిన వైద్యులకు సత్కారం జరిగింది. ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు, సభ్యులు పాల్గొన్నారు.

## జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ప్రతిభా పురస్కారాలు అందజేత



**కావలి రూరల్, మే 19 ప్రభాతవార్త :** కావలి పట్టణ జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో స్థానిక రవి నర్సింగ్ హోమ్‌లో ఆదివారం అధ్యక్షులు తోట వెంకటేశ్వర్లు అధ్యక్షతన కావలి పట్టణ పరిధిలోని 11 ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి పరీక్షా ఫలితాలలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థిని, విద్యార్థులకు కావలి పట్టణ ప్రముఖ వైద్యులు డాక్టర్ బెజవాడ రవికుమార్, డాక్టర్ ఎస్.మనోహర్‌బాబు, డాక్టర్ పి.వి.శివప్రసాద్‌ల చేతుల మీదుగా నగదు ప్రతిభా పురస్కారాలు అందజేశారు. ఈ 11 పాఠశాలలో అత్యధిక మార్కులు సాధించిన కావలి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయరాలు నీరజకు పూలమొక్కలు అందజేసి దుశ్శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా విచ్చేసిన డాక్టర్ ఎస్.మనోహర్‌బాబు, డాక్టర్ పి.వి.శివప్రసాద్‌లు మాట్లాడారు.కావలి పట్టణ జనవిజ్ఞాన వేదిక విద్యార్థులను ప్రోత్సహించేందుకు ఇటువంటి పురస్కారాలు ప్రదానం చేయడం అభినందనీయమన్నారు. కావలి పట్టణంలో జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఉచితంగా గుడ్డ సంచులు పంపిణీ, జిల్లా, పట్టణ స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్‌లు, ఉచితంగా మజ్జిగ పంపిణీ తదితర కార్యక్రమాలు డాక్టర్ల భాగస్వామ్యంతో చేయడం సమాజం పట్ల బాధ్యతలను పెంచినట్లు భావిస్తున్నామన్నారు. భవిష్యత్‌లో జనవిజ్ఞాన వేదిక చేసే కార్యక్రమాలలో మా వంతు సహాయ సహకారాలు అందజేయడం జరుగుతుందని తెలిపారు. అధ్యక్షులు తోట వెంకటేశ్వర్లు మాట్లాడుతూ డాక్టర్లు తమ విలువైన సమయాన్ని వెచ్చించి మా కార్యక్రమాలకు రావడం చాలా సంతోషంగా వుందన్నారు. విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెవివి కావలి పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శి గాదిరెడ్డి హరనాధ్, కోశాధికారి టి.సుబ్బరాయశర్మ, జిల్లా కార్యదర్శి జి.కళ్యాణి, ఉపాధ్యక్షులు సి.శారద, ఎస్.కె.ఖాదర్‌బాషా, కార్యవర్గ సభ్యులు యం.వి.యన్.ప్రసాదరావు, మండవ వెంకట రమణయ్య, ఎస్.కె.జమీర్, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కావ్య కృష్ణారెడ్డిని కలిసిన గౌడ సంఘం నేతలు



**కావలి రూరల్, మే 19 ప్రభాతవార్త :** కావలి ముసునూరులోని కావ్య నివాసంలో ఎన్డీఏ కూటమి కావలి టిడిపి అసెంబ్లీ అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డిని ఆదివారం కావలి రూరల్ మండలం గౌడ సంఘం నేతలు కలిశారు. కావ్య కృష్ణారెడ్డి కావలి ఎమ్మెల్యేగా గెలవబోతున్నారని అభినందించారు. ఈ సందర్భంగా గౌడ సంఘం నేతలు మాట్లాడారు. కావ్య కృష్ణారెడ్డి గెలుపుకు అహర్నిశలు కృషి చేశామన్నారు. రానున్న ఎన్నికల ఫలితాలలో కావ్య కృష్ణారెడ్డి అఖండ విజయం సాధించడమే కాకుండా అనుభవజ్ఞులైన నారా చంద్రబాబునాయుడు ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రి కాబోతున్నారని తెలిపారు. కావలి నియోజకవర్గ అభివృద్ధి కావ్యతోనే సాధ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నేతలు యం.యస్.గౌడ్, మండల గౌడ సంఘం నేతలు పాల్గొన్నారు.

## టు టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీస్ కార్డన్ సర్చ్
## సరైన పత్రాలు లేని 9 బైక్‌లు స్వాధీనం



**కావలి, మే 19 ప్రభాతవార్త :** కావలి పట్టణ టు టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో సర్కిల్ ఇన్స్‌పెక్టర్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఆదివారం పోలీసులు, స్పెషల్ పార్టీ పోలీసులతో కార్డన్ సర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. కావలి వైకుంఠపురం, పెద్దపవని రోడ్డు ప్రాంతాలలో సోదాలు చేసిన ఇళ్ళలో సరైన పత్రాలు లేని 9 మోటార్‌బైక్‌లు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా సిఐ శ్రీనివాసరావు మాట్లాడారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు కార్డన్ సర్చ్ ఆపరేషన్ చేపట్టడం జరిగిందన్నారు. సామాన్య ప్రజలలో ధైర్యం నింపుతూ పోలీస్ వ్యవస్థ పట్ల విశ్వాసం పెంచేందుకు ఈ కార్డన్ సర్చ్ ఆపరేషన్ చేయడం జరిగిందన్నారు. ఈ సోదాలో పరారులో వున్న నేరస్తులను గుర్తించి అదుపులోకి తీసుకోవడం, చోరీ సొత్తు, అనుమానంగా వున్న రికార్డులు లేని వస్తువులు, వాహనాలు, అక్రమ మద్యం, ఆయుధాలు, పేలుడు పదార్థాలు, మాదకద్రవ్యాలు వాటిని గుర్తించి స్వాధీనం చేసుకోవడం జరుగుతుందన్నారు. అనుమానం వున్న ఇళ్ళను తనిఖీ చేయడం జరిగిందన్నారు.

## శేషవాహనంలో కోదండరాముడు



**కోవూరు, మే 19 ప్రభాతవార్త :** కోవూరులోని గాంధీపార్కు సెంటర్‌లో వెలసి ఉన్న శ్రీ కోదండరామ స్వామి దేవస్థానంలో స్వామివారి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆదివారం స్వామివారు శేషవాహనంలో దర్శనమిచ్చారు. ఇటీవల ఈ శేషవాహనాన్ని కె. గోవర్థన్ గిరిగౌడ్ కుటుంబ సభ్యులు ఆలయానికి అందజేశారు. ఆదివారం స్వామివారు శేషవాహనంలో కోవూరు పురవీధుల్లో ఊరేగారు. ఈ శేషవాహన కార్యక్రమానికి ఉభయకర్తలుగా కోవూరుకు చెందిన గౌడ సంఘం వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ రుత్వికులు శ్రీకాంతాచార్యులు, మాజీ సీడీసీ చైర్మన్ జక్కంరెడ్డి కృష్ణారెడ్డి, భక్తులు ఉన్నారు.

## విజయోత్సవాలకు అనుమతి లేదు..కావలి డిఎస్పీ వెంకటరమణ



**వరికుంటపాడు,మే19,ప్రభాతవార్త :** ఎన్నికల ఫలితాలు అనంతరం ఎవ్వరికి విజయోత్సవాలు జరుపుకునేందుకు అనుమతులు లేవని కావలి డిఎస్పీ వెంకటరమణ అన్నారు.ఆదివారం మండలంలోని జడదేవి గ్రామంలోని రాజకీయనేతలు,ప్రజలతో ప్రత్యేక సమావేశాన్ని డిఎస్పీ వెంకటరమణ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో వరికుంటపాడు మండలంపై ప్రత్యేక శ్రద్ధ వహించామనీ,అందరికి సహకారంతో ఎన్నికలు ప్రశాంతంగా ముగిసాయన్నారు.జడదేవి గ్రామంలో ఎన్నికల పోలింగ్ రోజు పోలింగ్ సిబ్బందికి నాయకుల మధ్య జరిగిన చిన్నపాటి వివాదంపై కేసు నమోదు అయ్యిందన్నారు.ఎన్నికలు వస్తుంటాయి పోతుంటాయనీ కాని గ్రామంలోని వారందరూ కలిసి మెలసి ఉండాలనీ ఎలాంటి వివాదాలకు పోవద్దని,యువతను కూడా పెద్దలు అదుపుచేయాలనీ చిన్నపాటి వివాదం జరిగిన కఠిన చర్యలు ఉంటాయనీ హెచ్చరించారు.ఈ కార్యక్రమములో ఉదయగిరి సిఐ గిరిబాబు,ఎస్సై తిరుపతయ్య ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కాకర్ల విజయం తథ్యం ...లీగల్ సెల్ అధ్యక్షుడు రామారావు



**వరికుంటపాడు,మే19,ప్రభాతవార్త :** ఉదయగిరి నియోజకవర్గంలో తెలుగుదేశం,జనసేన,బీజేపి పార్టీ ల ఉమ్మడి అభ్యర్థి కాకర్ల సురేష్ విజయం సాధించడం తథ్యం అని నియోజకవర్గ లీగల్ సెల్ అధ్యక్షుడు సందిరెడ్డి రామారావు అన్నారు.ఆదివారం ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ ఉదయగిరి నియోజకవర్గంలో సేవా మార్గంగా ఎన్నికల ముందు నుండి ప్రజల గుండెల్లో స్థానం సంపాదించిన కాకర్ల సురేష్ కు ఉదయగిరి నియోజకవర్గ ప్రజలు పట్టం కట్టనున్నారనీ అన్నారు.కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అన్ని వర్గాల ప్రజలకు వైద్య సేవలు అందించడమే కాక తన వంతు ఆర్థిక సహాయం అందించారనీ,యువతి యువకులకు వృత్తి నైపుణ్యతలో శిక్షణ ఇవ్వడం,అన్న క్యాంటిన్ ద్వారా ఐదు రూపాయలకే భోజనం అందించడం ,పెళ్ళి కానుకలు అందించడం ద్వారా ప్రజలకు చేరువైయ్యారనీ ,ఇలా ప్రజా సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిన కాకర్ల సురేష్ ను ప్రజలు ఆశీర్వదించి ,అత్యధిక మెజారిటితో గెలిపించనున్నారనీ పేర్కొన్నారు.కాకర్ల సురేష్ గెలుపుతోనే ఉదయగిరి నియోజకవర్గం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని అన్నారు.

## ప్రజా సేవను గుర్తించి డాక్టరేట్ ప్రధానం



**సైదాపురం, మే 19, ప్రభాతవార్త** :మండల పరిధిలోని తుమ్మల తలుపూరు గ్రామానికి చెందిన నక్కా గిరి ప్రసాద్ చేసిన ప్రజాసేవ గుర్తించి భారత వర్చువల్ యూనివర్సిటీ ఫర్ పీస్ అండ్ ఎడ్యుకేషన్ బెంగుళూరు వారి ఆధ్వర్యంలో నీతి ఆయోగ్ కింద నక్కా గిరి ప్రసాద్‌కు డాక్టరేట్ ప్రధానం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను చేసిన ప్రజా సేవను గుర్తించి నీతి ఆయోగ్ యాజమాన్యం డాక్టరేట్ ప్రధానం చేయడం సంతోషంగా ఉందని తెలిపారు.

## వైభవంగా కోడిముద్దలు



**కోవూరు, మే 19 ప్రభాతవార్త :** కోవూరులో వెలసి ఉన్న శ్రీ కోదండరామ స్వామి దేవస్థానంలో స్వామివారి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆదివారం ఆలయ ప్రధాన అర్చకులు శ్రీకాంతాచార్యుల ఆధ్వర్య ంలో కోడి ముద్దల కార్యక్రమాన్ని సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. సంతానం లేనివారు ఈ కోడిము ద్దలు స్వీకరిస్తే పండంటి బిడ్డకు జన్మనిస్తారని ఈ సందర్భంగా రుత్వికులు తెలిపారు. ఈ కోడిముద్దల కార్యక్రమంలో మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సీడీసీ చైర్మన్ జక్కంరెడ్డి కృష్ణారెడ్డి, రుత్వికులు, భక్తులు ఉన్నారు.

## వాహనానికి ప్రత్యేక పూజలు



**కోవూరు, మే 19 ప్రభాతవార్త :** స్థానిక కోదండరామ స్వామి దేవస్థానంలో బ్రహ్మోత్సవాల సందర్భంగా కోవూరుకు చెందిన పోలుదాసు సాయి సందీప్ వారి కుటుంబ సభ్యులు స్వామివారి ఉత్సవ మూర్తులను కోవూరు పురవీధుల్లో తిప్పేందుకు గానూ ఒక ప్రత్యేక వాహనాన్ని తయారు చేయించారు. ఈ మేరకు ఈ వాహనానికి ఆదివారం ఆలయ ప్రాంగణంలో ప్రధాన అర్చకులు శ్రీకాంతాచార్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోలుదాసు కుటుంబ సభ్యులు, భక్తులు ఉన్నారు.

## బీసీ కాలనీలో పోలీసుల తనిఖీలు



**మనుబోలు, మే 19, ప్రభాతవార్త :** మనుబోలు పంచాయతీ కోదండరామపురం బీసీ కాలనీలో ఆదివారం పోలీసులు ముమ్మర తనిఖీలు చేపట్టారు. ఎస్పీ ఆదేశాల మేరకు నెల్లూరు రూరల్ డీఎస్పీ, సీఐ రాంబాబు, ఎస్సై అజయ్ కుమార్ ఆధ్వర్యంలో కార్డె న్‌చర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇల్లు తనిఖీ చేశారు. వచ్చే నెల 4వ తేదీ ఎన్నికల కౌంటింగ్ నేపథ్యంలో అనుమానస్పద వ్యక్తులు, అనుమానస్పద వాహనాలు, లిక్కర్ బాటిల్స్‌తో, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యల్లో భాగంగా ఈ తనిఖీలు చేస్తున్నట్లు ఎస్సై అజయ్‌కుమార్ తెలిపారు.

## గొట్టిపాటి శ్యామ్‌సుందర్‌నాయుడు మృతి పట్ల ఎమ్మెల్యే సంతాపం

**కావలి, మే 19 ప్రభాతవార్త :** మంచి రాజకీయ నాయకుడుగా, సర్పంచ్‌గా ప్రజల మన్ననల్ని పొందిన మాజీ సర్పంచ్ గొట్టిపాటి శ్యామ్‌సుందర్‌నాయుడు మృతి పట్ల కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తూ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఉదయగిరి నియోజకవర్గం జలదంకి మండలం గట్టుపల్లి చింతలపాలెంకు చెందిన శ్యామ్‌సుందర్‌నాయుడు మరణం తీరని లోటు అన్నారు.

## సుందరయ్య జీవితం పలువురికి ఆదర్శం

**వలేటివారిపాలెం మే 19, ప్రభాతవార్త :** కమ్యూనిస్టు యోధుడు పుచ్చలపల్లి సుందరయ్య జీవితం పలువురికి ఆదర్శమని సీఐటీయూ జిల్లా నేత జీవీబీ కుమార్ అన్నారు.తన యావదాస్తిని,జీవితాన్ని పేదప్రజలకు దారాదత్తం చేసిన మహోన్నతవ్యక్తి పుచ్చలపల్లి సుందరయ్య జీవితం నేటి తరానికి స్ఫూర్తిని ఇస్తుందని వివరించారు.ఆదివారం మండలంలోని అంకభూపాలపురంలో సుందరయ్య 39వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఎస్సీకాలనీలో ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని జెండా ఆవిష్కరించారు.ప్రసంగించారు.దక్షిణభారత కమ్యూనిస్టు ఉద్యమనిర్మాత,సీపీఎం అఖిలభారత వ్యవస్థాపక కార్యదర్శి సుందరయ్య భూస్వామ్యకుటుంబంలో జన్మించినట్లు తెలిపారు. అయినా తన జీవితాంతం పేదప్రజల అభ్యున్నతికి కృషిచేసినట్లు చెప్పారు. ఇందుకోసం తన యావదాస్తిని పేదప్రజలకు అంకిత చేసినట్లు తెలిపారు. ప్రజాసేవకోసం ఆయన ఎమ్మెల్యేగా, ఎంపీగా పనిచేసిన కాలంలో ఆయన నిరాడంబరత నేటి తరానికి ఆదర్శమన్నారు. సైకిల్ మీద పయనించి ప్రజలతో మమేకమయ్యేవారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నేతలు సుబాన్, సాధు చెన్నకేశవులు,నేలకూరి వెంకటేశ్వర్లు,మంగి జక్రయ్య,దానయ్య, మల్లెల అంకయ్య,డేవిడ్,ప్రగడ రామాంజయ్య,ప్రభాకర్,సామేలు,యోహాను తదితరులు పాల్గొన్నారు.

## కావమ్మ ఆలయంలో అన్నదానం



**నెల్లూరు,మే19 ప్రభాతవార్త-విద్య :** నగరంలోని స్థానిక చేపలమార్కెట్ సమీపంలోని బెస్తపాలెం లో వెలసియున్న శ్రీ కావమ్మ ఆయంలో గుడి వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని భక్తులు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా నారాయణ విద్యాసంస్థల జిఎం వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి పాల్గొని అన్నదానాన్ని గావించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు గుడి నిర్వాహకులు ప్రతి ఏటా వార్షికోత్సవ వేడుకలు నిర్వహించటంతోపాటూ సేవా కార్యక్రమాలు చేపడట్టం హర్షనీయమన్నారు. భవిష్యత్‌లో ఆలయ అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు పి.పరందామయ్య, పి.వేణు, వి.అనూష, పి.పురుషోత్తం, పి.కళాధర్, పివి రమణయ్య, విజయలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## కావలిలో టిడిపి జెండా ఎగురవేసేందుకు కమ్మ వారి కృషి చెప్పుకోదగ్గది



**కావలి, మే 19 ప్రభాతవార్త :** కావలి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ జెండా ఎగురవేసేందుకు కమ్మ వారు చేసిన కృషి చెప్పుకోదగ్గదని కావలి టిడిపి అసెంబ్లీ అభ్యర్థి దగుమాటి వెంకట కృష్ణారెడ్డి(కావ్య కృష్ణారెడ్డి) ప్రశంసించారు. ఆదివారం కమ్మ వారి సేవా సమితి ఆధ్వర్యంలో కమ్మ సోదరులు కావ్య నివాసానికి భారీగా తరలివెళ్లారు. దుశ్శాలువలతో, బొకెలతో ఆయనను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కమ్మ నేతలు మాట్లాడుతూ ఈ ఎన్నికలలో కావ్య కృష్ణారెడ్డి భారీ మెజార్టీతో గెలుపొందబోతున్నారని తెలిపారు. కావలిలోని అరాచక పాలన పోయి ప్రశాంత కావలి రాబోతుందన్నారు. కావలిలో రౌడీయిజాన్ని అణిచివేసి కావలిని ప్రశాంతంగా వుంచడం జరుగుతుందన్నారు. టిడిపి అసెంబ్లీ అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ తమదిగా భావించి నిద్రాహారాలు మాని కావలిలో తెలుగుదేశం పార్టీకి పట్టంకట్టి చంద్రబాబుకు కావలిని కానుకగా ఇవ్వబోతున్న కమ్మ సోదర, సోదరీమణులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు. రాజకీయ అధికార పదవులలో సముచిత స్థానం కల్పిస్తానన్నారు. ఎల్లవేళలా అందుబాటులో వుంటానన్నారు. ఏ సమస్య వచ్చినా పరిష్కరిస్తానని తెలిపారు. టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాలేపాటి సుబ్బానాయుడు మాట్లాడుతూ కల్మషం లేకుండా, నిజాయితీగా ఐక్యతతో మనమంతా కష్టపడి పనిచేసి కావలిలో కావ్య కృష్ణారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిస్తున్నామన్నారు. చిన్నచిన్న విషయాలు పక్కన పెట్టి కావ్య విజయానికి దోహదం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరున ధన్యవాదాలు చెబుతున్నానని మాలేపాటి తెలిపారు. ఈ కార్యక్రమంలో కమ్మ సోదరులు భారీగా తరలివచ్చి పాల్గొన్నారు.

## పిడుగుపాటుకు గేదె మృతి



**సీతారామపురం మే 19 ప్రభాతవార్త :** పిడుగుపాటుకు గురై గేదె మృతి చెందిన సంఘటన మండలంలోని పబ్బులేటిపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. ఆదివారం సాయింత్రం కురిసిన భారీ వర్షానికి పిడుగు పడి పబ్బులేటిపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ బి. రామయ్య అనే రైతుకి చెందిన గేదె మృతి చెందిందని రైతు వాపోయాడు. ప్రభుత్వం తమని ఆదుకోవాలని రైతు కోరాడు.

## చిరస్మరణీయుడు పుచ్చలపల్లి సుందరయ్య



**బుచ్చి మే 19 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెం మండలంలో సిఐటియు నాయకులు కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 39 వవర్ధంతిని ఘనంగా నిర్వహించారు. బస్టాండ్ సెంటర్‌లో సిఐటియు ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళుర్పించారు.ఈ సందర్భంగా మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా సిఐటియు నాయకులు చల్లకొలుసు మల్లికార్జున మాట్లాడుతు సమసమాజం కోసం కృషి చేసిన మహోన్నత వ్యక్తి పుచ్చలపల్లి సుందరయ్య అని కొనియాడారు. ప్రజలందరికి భుక్తికోసం,భూమికోసం పోరాటాలు చేశారని అన్నారుజ అనేక వేల ఎకరాల భూమిని స్వాదీనం చేసుకొని నిరుపేదలందరికి పంపిణి చేశారని తెలిపారు. ఆయన స్ఫూర్తితో యువత పనిచేయాలని అన్నారు. ఈకార్యక్రమంలో అద్యక్షులు షేక్.మునీర్ అహ్మద్, సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి శ్రీనివాసులు, ఖాదర్‌భాషా, సిఐటియు కార్యకర్తలు పాల్గొన్నారు. అలాగే సిపిఎం పార్టీ కార్యాలయంలో ఆవాజ్ నాయకులు షేక్ జానీభాషా పుచ్చలపల్లి సుందరయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

## పోలీస్ కార్డన్ సర్చ్ ఆపరేషన్‌లో 14 మోటార్‌సైకిళ్లు, రెండు ఆటోలు, కత్తులు, గొడ్డళ్లు



**కావలి, మే 19 ప్రభాతవార్త :** కావలి పట్టణంలో ఆదివారం తెల్లవారుజామున వన్‌టౌన్ స్టేషన్ పరిధిలో ఇస్లాంపేట, తదితర ప్రాంతాలలో కావలి వన్‌టౌన్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ రాజేష్, పోలీస్ సిబ్బంది, స్పెషల్ పార్టీ సిబ్బందితో కార్డన్ సర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. ఈ తనిఖీలలో భాగంగా ఎలాంటి ఆధార పత్రాలు లేని 14 మోటార్‌బైక్‌ల్ని, రెండు ఆటోల్ని, రెండు కత్తులు, రెండు చాకులు, ఒక గొడ్డల్ని స్వాధీనపర్చుకున్నట్లు సిఐ రాజేష్ తెలిపారు. అనుమానం వచ్చిన ఇళ్లు అన్ని తనిఖీ చేశామన్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు శాంతిభద్రతల నిమిత్తం సోదాలు చేసినట్లు తెలిపారు. ఎన్నికల నియమావళిని ఉల్లంఘించకుండా ప్రజలకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. శాంతిభద్రతలకు అవరోదం కలిగిస్తే కఠిన చర్యలు వుంటాయని సిఐ రాజేష్ హెచ్చరికలు చేశారు. ఈ ప్రాంతాలలో వున్న రౌడీలు, అనుమానితులను విచారించినట్లు తెలిపారు. వారి నడవడికలపై నిఘా వుంచినట్లు తెలిపారు.

## కల్లుగీత కార్మికులకు చేయూత



**కలువాయి మే 19 ప్రభాతవార్త :** గౌడ, కల్లుగీత పారిశ్రామికుల సంఘం,గౌడ సేవాసమితి ట్రస్టు వారి ఆద్వర్యంలో కలువాయిలోని నూకనపల్లి గ్రామంలో ఆదివారం ఇటీవల ప్రమాదానికి గురైన ఎల్లసిరి శ్రీహరి అనే కల్లుగీత కార్మికుడికి పది వేల రూపాయాలు ఆర్ధిక సహాయం అందజేసి వారి కుటుంబానికి భరోసా ఇచ్చారు. గౌడసేవా సమితి ట్రస్టు వ్యవస్థాపక అద్యక్షులు దివంగత కోసూరు గోవిందయ్య గౌడు ఆశయసాధన నిమిత్తం కల్లుగీత కార్మికులు ఎక్కడైనా ప్రమాదానికి గురైతే వారికి ఆర్ధికంగా చేయూత నివ్వడం మేమున్నామని భరోసా కల్పించడం జరుగుతుందని జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కోసూరు రాజశేఖర్‌గౌడ్ తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా గౌడు సంఘం అద్యక్షులు తోట ప్రభాకర్‌గౌడ్, వారి కుటుంబాన్ని పరామర్శించి నగదు అందించిన అనంతరం ట్రస్టు ఉద్దేశాలను గురించి ఆయన మాట్లాడుతు జిల్లాలో పదోతరగతిలో గౌడ కులస్తులు మంచి ఉత్తీర్ణత మార్కులు సాదించిన వారికి ఆర్ధికంగా చేయూత నివ్వడం జరుగుతుందని అన్నారు.ఈకార్యక్రమంలో జిల్లా ఉపాధ్యాక్షులు వేంపులూరు శ్రీనివాస్‌గౌడ్,నాసిన పెంచలయ్య గౌడ్, కలువాయి మండల సొసైటీ ప్రెసిడెంట్ జడప్రోలు శంకరయ్యగౌడ్,జిల్లా యువత అద్యక్షులు తాళ్ళ రాజాగౌడ్,పొదలకూర విజ్ఞాన్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ అనం సుబ్బారావు గౌడ్ ,కోశాదికారి చిన్న గోవింద్‌గౌడ్,యువత సభ్యులు పచ్చూరు దశయ్యగౌడ్,ముక్కు జనార్దన్‌గౌడ్,కల్లు గీత కార్మికులు తదితరులు పాల్గొన్నారు.